



Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం 20-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :170 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన సీఎం రేవంత్



- రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.
- నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు.
- రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు.
- ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు.

హైదరాబాద్: ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకుముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. (%ువశ్రీఖఅస్త్రుఖు చీవఒం)

"ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి" అని సీఎం అన్నారు.



## భవిష్యత్తు తరాలకు మేలు చేసేలా విజన్ డాక్యుమెంట్: డిప్యూటీ సీఎం భట్టి

- రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

హైదరాబాద్: రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో 2047 విజన్ డాక్యుమెంట్‌పై సమావేశం నిర్వహించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్య సాధన కోసం అడుగులు వేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఐఎస్‌బీ అధికారులు.. వివిధ శాఖలను సంప్రదించి ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారన్నారు. తెలంగాణను ఎలా తీర్చిదిద్దనున్నామో డాక్యుమెంట్ ద్వారా వివరించాలని నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు.రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం తదితర విషయాలను డాక్యుమెంట్‌లో ప్రస్తావించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ శాఖల కార్యదర్శులు, మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌కు తుది రూపు తీసుకురావాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, సీఎస్ రామకృష్ణరావు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ కు సత్యసాయి బాబా అంకురం: పవన్ కళ్యాణ్




- ప్రజల దాహార్తిని తీర్చాలన్నది బాబా ఆలోచన
- నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతులు
- ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ వల్లే సాధ్యం
- రాయలసీమలో జన్మించడం మహనుభావులకే సాధ్యం
- బాబా సేవా స్ఫూర్తిని కొనసాగిస్తాం

**పుట్టపర్తి, నవంబర్ 19 (సదా మీకోసం) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన జల్ జీవన్ మిషన్ పథకానికి భగవాన్ సత్యసాయి బాబా ఎప్పుడో అంకురం వేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం తెలిపారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు.

పేజి 2లో

## బాబా చూపిన బాటలోనే నడుద్దాం: మంత్రి లోకేష్

- సత్యసాయి శత జయంతి ఉత్సవాలు వైభవం
- మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు బాబా మన మధ్యే
- ప్రపంచస్థాయి విద్య, వైద్య సేవలు
- ప్రధాని మోదీ హాజరు, స్మారక నాణెం విడుదల
- ముఖ్యమంత్రితో పాటు ప్రముఖులు హాజరు



మిగతాది 2లో

## సచిన్ టెండూల్కర్‌కు బాబా అనుబంధం

- బాల్యం నుంచే దైవ సంబంధ అనుభూతి
- వైట్‌ఫీల్డ్‌లో బాబా దర్శనం మరవలేనిది
- అడగకుండానే సందేహాలు చెప్పేవారు
- 2011 ప్రపంచ కప్ విజయం బాబా ఆశీస్సే
- బాబా ఆశీస్సులు ఎప్పుడూ నడిపిస్తున్నాయి



మిగతాది 2లో

## పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసమే: షర్మిలా రెడ్డి




- బాబు, జగన్‌లు ప్రజలను మోసం చేశారు
- కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వానికి బాండ్ పేపర్
- హామీ అమలుపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలి
- స్టీల్ ప్లాంట్‌ను చంపే కుట్ర జరుగుతోంది

**విజయవాడ, నవంబర్ 19 (సదా మీకోసం) :** మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, జగన్ లు 11 ఏళ్లుగా ఎమ్.ఓ.యుల, పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం తెలిపారు.



## సింగరేణి భవన్ ముట్టడికి యత్నం..

### కవిత అరెస్ట్

హైదరాబాద్: నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు.



## బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్లు

- రూ. 20.29 కోట్లు మంజూరు: మంత్రి సవిత
- 922 హాస్టళ్లలో రూ. 16.85 కోట్లతో ఏర్పాటు
- 55 గురుకులాల్లో ప్లాంట్ల కోసం రూ. 3.44 కోట్లు
- 45 రోజుల్లో ఏర్పాటు పూర్తికి ఆదేశం
- విద్యార్థుల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రాధాన్యం



**అమరావతి, నవంబర్ 19 (సదా మీకోసం) :** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎం.జె.పి. గురుకులాల విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 20.29 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను 45 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆమె బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

# సంపాదకీయం

## విపక్షాల దౌర్బల్యమే మోదీ విజయం

'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ....

'మీరు బిహార్‌లో ఎన్నికల కవరేజ్‌కు వెళ్లి పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. అక్కడ ఎన్డీఏ అధికారంలోకి రావడం ఖాయం' అని ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే ఒక సీనియర్ జర్నలిస్టు సలహా ఇచ్చారు. ఆయన ఏ ఉద్దేశంతో ఈ సలహా ఇచ్చారో కానీ దేశంలోని పరిస్థితులు చూస్తుంటే ప్రధాని మోదీకి దేశ రాజకీయాల్లో తిరుగులేదనే అభిప్రాయం చాలా మందిలో నెలకొని ఉన్నదని తెలుస్తోంది. మోదీకి మించిన, బలమైన నాయకుడు ఇతర పార్టీల్లో లేకపోవడం మాత్రమే కాదు, భారతీయ జనతా పార్టీకున్న ఎన్నికల యంత్రాంగం, పటిష్ఠ వ్యూహరచన చేసే శక్తి, కింది స్థాయి నుంచి పరిస్థితులను అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోగల నిశిత దృష్టి, అన్నిటినీ మించి వ్యవస్థలపై ఉన్న పట్టు మూలంగా కమలనాథులను ఓడించడం కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు సాధ్యం కాదేమోనన్న అంచనా చాలా మందికి ఉన్నది.

అయినప్పటికీ బిహార్‌లో ఫలితాలు భిన్నంగా ఉండవచ్చునేమో అన్న ఆశలు బీజేపీ వ్యతిరేకులకు చివరివరకూ మిణుకుమిణుకుమంటూనే ఉన్నాయి. దాదాపు 20 ఏళ్లు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉండడం, బీజేపీకి స్థానిక నాయకుడంటూ లేకపోవడం మాత్రమే కాదు, ఎన్నికల కమిషన్ అక్రమాలు చేస్తున్నదన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు ఉధృతంగా ప్రయత్నం చేయడం, బలహీనవర్గాలకు మోదీ వ్యతిరేకమని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తీవ్రయత్నాలు చేయడం మూలంగా ప్రతిపక్షాలు పుంజుకోవచ్చుననే అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ ఇద్దరూ చేపట్టిన ఓటర్ అధికార యాత్రకు భారీ ఎత్తున ప్రతిస్పందన లభించింది. ఒక లక్ష్యం ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ఏరియాలో ఈ యాత్రను చేపట్టారు. గయాలో తొక్కిసలాటలో ఒక యువకుడు కూడా మరణించాడు. ముఖ్యంగా సీమాంచల్‌లో రాహుల్ యాత్ర అన్ని రికార్డులను అధిగమించి 2 లక్షలకు పైగా జనాన్ని ఆకర్షించింది. ఎన్నికల ప్రచార సమయంలో కూడా రాహుల్, ప్రియాంక, తేజస్వి సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

'బహిరంగ సభలకు, యాత్రలకు జనం పెద్ద సంఖ్యలో హాజరు కావడం, హాజరైన జనం ఓటర్లుగా మారడం అనేది ఒకటి కాదు' అనేది చరిత్రలో అనేకసార్లు రుజువైంది. 1994లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పాల్గొన్న ఏలూరు సభకు లక్షలాది మంది హాజరయ్యారు. కానీ ఆశ్చర్యకరమేమంటే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కేవలం 26 సీట్లు రాగా, తెలుగుదేశం 216 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ కంటే వామపక్షాలకు ఎక్కువ(34) సీట్లు లభించాయి. 1977లో ఎమర్జెన్సీ అనంతరం ఉమ్మడి బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం ఆమెకు నీరాజనాలు పట్టారు. కానీ ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ బిహార్‌లో అప్పుడున్న మొత్తం 54 సీట్లను కోల్పోయింది. ఈ రెండు సంఘటనలతో పాటు రాహుల్ సభలకు పెద్ద సంఖ్యలో జనం రావడాన్ని బట్టి రెండు అంచనాలకు రావచ్చని స్పష్టమవుతోంది. ప్రజా వ్యతిరేకత అనేది ఉంటే అది పైకి కనపడకుండా చాప కింద నీరు లాగా పాకుతుంది. ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు ఇద్దరూ కాంగ్రెస్ పట్ల ప్రజా వ్యతిరేకతను కనిపెట్టలేకపోయారు. ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో రాహుల్ విఫలమయ్యారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జనం నాడిని పసిగట్టి అందుకు తగ్గ వ్యూహరచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతోంది. ప్రతికూల అంశాలను కూడా మోదీ అనుకూలంగా మార్చుకోగలిగితే, అనుకూల అంశాలను కూడా రాహుల్ వ్యతిరేకంగా మార్చుకుంటున్నారేమో!

ఆశ్చర్యమేమంటే, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సభలకు పెద్ద సంఖ్యలో జనం వచ్చిన నియోజకవర్గాలన్నిటిలోనూ కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కాంగ్రెస్ గెలిచిన ఆరు సీట్లలో మూడు సీట్లు అతి స్వల్ప మెజారిటీతో గెలిచింది. కాంగ్రెస్ 5 సీట్లలోనూ, ఆర్‌జేడీ ఒక సీటులోనూ డిపాజిట్ కోల్పోగా ఎన్డీఏ ఎక్కడా డిపాజిట్ కోల్పోకపోవడం గమనార్హం.

ఒక యంత్రాంగం అంటూ లేకపోవడం వల్ల కాంగ్రెస్ ఓడిపోయింది. కానీ ఆర్‌జేడీ ఘోర వైఫల్యమే బిహార్ ఎన్నికల్లో అన్నిటికంటే విద్దూరమైన విషయం. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్‌జేడీ అన్ని పార్టీల కంటే ఎక్కువగా%-% అంటే 75 సీట్లు గెలుచుకుంది. ఈసారి తన సీట్లు తప్పకుండా పెంచుకుంటుందని చాలా మంది ఆశించారు. బిహార్‌లో మండల్ రాజకీయాల్లో బలమైన పునాది ఉన్న రాష్ట్రీయ జనతాదళ్ 143 సీట్లలో పోటీ చేసి కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకోవడానికి కారణం ఏమిటి? ఆర్‌జేడీకి ప్రధాన ఓటు బ్యాంక్ అయిన యాదవులకూ, ఇతర అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలు, మహిళలు, దళితులకూ మధ్య వైరుధ్యం ఈ ఎన్నికల్లో కొట్టొచ్చినట్లు కనపడిందని ఒక విశ్లేషకుడు తెలిపారు. యాదవులకు 37 శాతం సీట్లిచ్చి, అత్యంత వెనుకబడిన వర్గాలకు కేవలం 11 శాతం సీట్లు ఇవ్వడం వల్ల ఆర్‌జేడీ కొత్త సామాజిక పునాదిని ఏర్పర్చుకోలేకపోయిందని ఆయన చెప్పారు. తన సొంత కుటుంబంలోని లుకలుకలనే ఆర్‌జేడీ పరిష్కరించుకోలేకపోయింది. ఆర్‌జేడీ తన వైఫల్యానికి గతంలో లాగా కాంగ్రెస్ వంటి మిత్రపక్షాలను నిందించేందుకు వీలు లేకుండా పోయింది. తాను పోటీ చేసిన సీట్లలో నాలుగోవంతు కూడా గెలుచుకోలేనప్పుడు ఇతరులను నిందించి అర్థం లేదు.

ఇంకా ఆశ్చర్యకరమయిన విషయం ఏమంటే దేశంలో ఎన్నో పార్టీల తరఫున వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిశోర్ స్వయంగా పార్టీ పెట్టి, గత ఏడాది కాలంగా జనం మధ్యలో తిరగడం ప్రారంభించారు. అనేకమంది మాజీ బ్యూరోక్రాట్లు, మేధావులకు టిక్కెట్లు ఇచ్చారు. ఆయన సభలకు కూడా జనం భారీగా హాజరయ్యారు. ఇంతకాలం తాను పార్టీల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయలను ఆయన విచ్చలవిడిగా ఖర్చు పెట్టారు. బిహార్‌లో జన ప్రభంజనం వీస్తుందని, బొటాబొటి మెజారిటీ వచ్చినా అది తన ఓటమిగానే భావిస్తానని ఆయన చెప్పుకున్నారు. కానీ ఆయన మాటలన్నీ ప్రగల్భాలుగా మిగిలిపోయాయి. ఆయన స్థాపించిన 'జన సురాజ్ పార్టీ' 238 స్థానాల్లో పోటీ చేస్తే 236 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. రాజకీయ పార్టీలు ఎంతవరకు ఇలాంటి వ్యూహకర్తలను నమ్మాలో గ్రహించేందుకు ప్రశాంత్ కిశోర్ ఘోర వైఫల్యం ఒక ఉదాహరణ.

ప్రశాంత్ కిశోర్ మాత్రమే కాదు, మహాగఠ్ బంధన్‌లో ఉన్న అన్ని పార్టీలు గతంలో కంటే ఘోరంగా పరాజయం పొందడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. మండల్ రాజకీయాలకు నెలవైన బిహార్‌లో ఎవరూ ఊహించలేని మార్పు జరుగుతున్నదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. అది బీజేపీ సీట్ల సంఖ్య ఈసారి గతంలో కంటే ఎక్కువ పెరగడమే కాక, బీజేపీతో చేతులు కలిపిన పార్టీలు కూడా తమ సంఖ్యా బలాన్ని పెంచుకోవడం కూడా. బీజేపీ హిందూత్వ రాజకీయాలు బిహార్‌లోనూ ప్రభావం చూపుతున్నాయని ఒక విశ్లేషకుడు అంటే, ప్రజలు మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి స్వాగతం పలుకుతున్నారని ఎన్డీఏ భాగస్వామి పక్షమైన తెలుగుదేశం అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశ్లేషించారు. ఏమైనా బిహార్‌లో బీజేపీ సారథ్యంలో ఎన్డీఏ విజయం సాధించడం దేశ రాజకీయాల తీరుతెన్నులపై ప్రభావం చూపక తప్పదు. ప్రతిపక్ష కూటమిలో మొదటి నుంచి పొడజూపిన అంతర్గత వైరుధ్యాలు కూడా ఈ ఫలితాలకు దారితీసి ఉండవచ్చు. ఓటర్ అధికార యాత్ర ద్వారా ప్రదర్శించిన వాపును బలుపుగా మార్చుకోవడంలో కాంగ్రెస్, ఆర్‌జేడీ విఫలమయ్యాయి. సీట్ల సర్దుబాటులో రెండు పార్టీలు చివరి వరకు ఘర్షించడం, స్నేహపూర్వక పోటీ పేరుతో దాదాపు 10 సీట్లలో కాంగ్రెస్ మిత్రపక్షాలతో తలపడడం, ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును ప్రకటించడంపై అభ్యంతరాలు వ్యక్తం

# కరుణ, శాంతి, కర్మలపై ఆలోచించాలి

సేవ పరమో ధర్మః అనేది మన జీవన విధానంలో ఉందని, 'లవ్ ఆల్ సర్వ్ ఆల్' అని భగవాన్ సత్యసాయి బాబా బోధించారని, ఆచరించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న అనంతరం, హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

**ప్రధాని మోదీ సందేశం**

సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మనకు ఒక వరమని ప్రధాని తెలిపారు. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోందని, ఆయన జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేదన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా సత్యసాయి సేవా దళ్ సభ్యులు సేవలు అందిస్తున్నారని, భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు తనకు బాగా గుర్తున్నాయని తెలిపారు. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారన్నారు. ఉచితంగా వైద్యం అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారని, సుకన్య సమృద్ధి యోజన కోసం ట్రస్టు వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రధాని తెలిపారు.

**గిర్ జాతి గోవుల పంపిణీ**

సత్యసాయి ట్రస్టు తరఫున వంద గిర్ జాతి గోవులను పేదవారికి తన చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని, పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా మారుతాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అవసరమని, 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు**

ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ సత్యసాయి బాబా అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపమని, 'లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్' అనేది ఆయన చూపిన దారి అని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్ని బోధించారు, ఆచరించారు, ఫలితం చూపించారని తెలిపారు.

భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ' అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు తనతో చర్చించారని, విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందిస్తున్నారని, 102 సత్యసాయి విద్యాలయాలు 60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ, జనరల్, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలు అందుతున్నాయన్నారు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు తాగునీటిని అందించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం

# బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్లు

మొదటి పేజీ తరువాయి

బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే నాణ్యమైన భోజనం కోసం సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, పరిశుద్ధమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు.

మంజూరు చేసిన రూ. 20.29 కోట్లలో, 922 బీసీ హాస్టళ్లలో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 16.85 కోట్లు విడుదల చేశామని తెలిపారు. అలాగే 109 ఎం.జె.పి. గురుకులాలకు గానూ 54 గురుకులాల్లో ఇప్పటికే ప్లాంట్లు ఏర్పాటు చేశామని, మిగిలిన 55 గురుకులాల్లో ఆర్.ఓ. ప్లాంట్ల కోసం రూ. 3.44 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ఈ ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను రాబోయే 45 రోజుల్లో పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, ఎం.జె.పి. గురుకులాల కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు.

# పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసమే: షర్మిలా రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సి.ఐ.ఐ సమ్మిట్ పేరుతో చంద్రబాబు 'డబ్బా' కొడుతున్నారని, విజన్, పట్టుదల లేవని ఆమె విమర్శించారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు అంటే సంతోష పడాలో, నవ్వుకోవాలో అర్థం కావడం లేదని అన్నారు.

ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలనేది కాంగ్రెస్ సిద్ధాంతమని, భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు రావాలని కోరుకుంటామని తెలిపారు. కానీ గత 11 ఏళ్లుగా పెట్టుబడుల పేరుతో జరుగుతున్నది మోసమేనని, చంద్రబాబు, జగన్ లు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు.

2014-19 మధ్య చంద్రబాబు మూడు సమ్మిట్‌లు పెట్టి 1761 ఎమ్.ఓ.యులు కుదుర్చుకుని 19 లక్షల కోట్ల పెట్టుబడులు, 30 లక్షల ఉద్యోగాలు అన్నారని, 10 శాతం కూడా గ్రౌండ్ కాలేదని విమర్శించారు. అలాగే జగన్ 2023లో విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్ పెట్టి 387 ఎమ్.ఓ.యులు చేసుకుని 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అని ఊదరగొట్టారని, ఆయన హయాంలో కూడా 10 శాతం అమలు కాలేదని అన్నారు. ఇద్దరి హయాంలో చేసుకున్న పెట్టుబడులు వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి జరిగేది, నిరుద్యోగులు ఉండేవాళ్ళు కాదని ఆమె తెలిపారు. ఇప్పటికీ ఉద్యోగాలు లేక యువత బయట రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, టిఫిన్ సెంటర్లలో పని చేసే గత్యంతరం ఉండేది కాదని అన్నారు.

**బాండ్ పేపర్‌పై సంతకం చేయండి**

కాంగ్రెస్ పార్టీ పక్షాన చంద్రబాబుకి ఒక బాండ్ పేపర్ పంపిస్తున్నామని, 613 ఎమ్.ఓ.యులు, 16.31 లక్షల ఉద్యోగాలు, 13 లక్షల కోట్ల పెట్టుబడులు అని రాసి సంతకం పెట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పటిలోగా అమలు అవుతాయో చెప్పి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ చేశారని విమర్శించారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేలు ఇస్తుంది అని హామీ ఇచ్చి, ఇప్పుడు కేంద్రం ఇచ్చే పి.ఎం. కిసాన్ తో లింక్ పెట్టారని అన్నారు. మొన్నటి తుఫాన్‌కి 20 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, దానిని 4 లక్షలకు కుదించారని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు మాటలు దారుణమని, ప్లాంట్‌ను చంపి అదానీకి ఇవ్వాలని కుట్ర చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ బాధ్యత మరిచి నింద కార్మికుల మీద పెడతారా అని ప్రశ్నించారు.

# సింగరేణి భవన్ ముట్టడికి యత్నం..

మొదటి పేజీ తరువాయి

సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో విషాదం.. లిఫ్టులో ఇరుక్కొని బాలుడి మృతి

హైదరాబాద్: నగరంలోని ఎల్లారెడ్డిగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్‌లో ఇరుక్కొని బాలుడు మృతి చెందాడు. అపార్ట్‌మెంట్ అయిదో అంతస్తులో నివాసం ఉండే నరుసు నాయుడు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (5) మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి తల్లి, సోదరుడితో పాటు ఇంటికి వచ్చిన బాలుడు లిఫ్ట్‌లో అయిదో అంతస్తులోకి వెళ్లాడు. తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో 4, 5 అంతస్తుల మధ్య లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు. వెంటనే బాలుడిని బయటకు తీయగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి మృతితో అపార్ట్‌మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జల్ జీవన్ మిషన్ కు సత్యసాయి బాబా అంకురం: పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి

ఏ ప్రభుత్వం ఆలోచన చేయని రోజుల్లో ఓ ఆధ్యాత్మిక గురువుగా ప్రజల దాహార్తిని తీర్చాలన్న ఆలోచన సత్యసాయి బాబా చేశారని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆ సత్కార్యానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వపరమైన అనుమతులను సత్వరం అందేలా చూశారని అన్నారు. నేడు ఆ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందుతోందని చెప్పారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న వ్యక్తుల వల్లే ఇది సాధ్యమన్నారు.

సేవా స్ఫూర్తిని కొనసాగిస్తాం

సత్యసాయి బాబా గొప్ప ఆధ్యాత్మిక తేజస్సు కలిగినవారని, విపరీతమైన నీటి కొరత ఉండే రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో ఆయన పుట్టడం మహానుభావులకే సాధ్యమని పవన్ కళ్యాణ్ తెలిపారు. విదేశీయులు సైతం బాబా గొప్పదనం గురించి ఎక్కువ చెబుతారని, ఆయన సేవాతత్పరతకు సచిన్ టెండూల్కర్ లాంటి ప్రముఖులు సైతం ప్రభావితమయ్యారని గుర్తుచేశారు. బాబా వారి సేవా స్ఫూర్తిని నరేంద్ర మోదీ నేతృత్వంలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి బాబా వారి మహా సమాధిని దర్శించుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రూ. 100 స్మారక నాణాన్ని, పోస్టల్ స్టాంపులను విడుదల చేశారు.

# బాబా చూపిన బాటలోనే నడుద్దాం: మంత్రి లోకేష్

మొదటి పేజీ తరువాయి

భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. బాబా చూపిన బాటలో అందరం నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.

మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు సత్యసాయి బాబా మన మధ్యే ఉంటారని మంత్రి లోకేష్ తెలిపారు. ఇక్కడకు వచ్చినపుడల్లా 'బంగారూ' అని బాబా పిలిచినట్లుగా అనిపిస్తుందని సత్యసాయి బాబాను స్మరించుకున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు అందిస్తోందని మంత్రి తెలిపారు.

కాగా, సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ముందుగా సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ఉత్సవాల్లో భాగంగా బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ. 100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వి.వి.ఐ.పి.ల రాక సందర్భంగా పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# సచిన్ టెండూల్కర్‌కు బాబా అనుబంధం

మొదటి పేజీ తరువాయి

భారత రత్న, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవంలో పాల్గొని, బాబా పట్ల తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని, దివ్యానుభూతులను హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఆయన సందేశం భక్తులను కదిలించేలా, బాబా మహిమను గుర్తుచేసేలా నిలిచింది.

"సత్యసాయి బాబాకు నా ప్రణామాలు. ఆయన నాకు చిన్నతనం నుంచే ఒక దైవసంబంధం లాంటి అనుభూతిని ఇచ్చారు" అని తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ సచిన్ తెలిపారు. తనకు ఐదేళ్ల వయసులో ఉండగా ఎక్కడికైనా వెళ్లినా, 'ఈ బాలుడు బాల సత్యసాయి బాబాలా ఉన్నాడు' అని అందరూ చెప్పేవారని, తరువాత బాబాతో ఏర్పడిన అనుబంధం ఆ మాటలకు అర్థం చూపిందని ఆయన తెలిపారు.

1990లలో వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి బాబా దర్శనం పొందిన సందర్భాన్ని సచిన్ ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. "మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహం వుందో బాబా ముందుగానే చెప్పేవారు. ఇది నమ్మశక్యం కాకపోయినా... నేను అనుభవించిన సత్యం" అని ఆయన తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా ఇచ్చిన బోధనలు తన జీవితాన్ని ప్రభావితం చేశాయని తెలిపారు.

ప్రపంచ కప్ సమయంలో ఆశీస్సులు

2011 ప్రపంచ కప్‌కు సంబంధించిన మరచిపోలేని ఘట్టాన్ని ఆయన పంచుకున్నారు. "ఆ వరల్డ్ కప్ సమయంలో అపారమైన అంచనాలు, ఒత్తిడి ఉండేవి. బెంగళూరులో మా క్యాంప్ జరుగుతున్నప్పుడు బాబా ఫోన్ చేసి, ఒక పుస్తకం పంపించానని చెప్పారు. ఆ పుస్తకం నాలో అనూహ్యమైన విశ్వాసాన్ని రగల్చింది" అని సచిన్ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. "2011లో ముంబైలో ఇండియా, శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్‌లో భారత జట్టు గెలిచి ట్రోఫీ అందుకున్నప్పుడు... అది నా జీవితంలో గోల్డెన్ మూమెంట్. అది బాబా ఆశీస్సుల వల్లే సాధ్యమైంది" అని తెలిపారు. ఆ విజయంతో బాబా తనకు అంతర్గత శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రసాదించారని తెలిపారు. "బాబా మన వెంట ఉంటే భయం అనే మాటనే ఉండదు. ఆయనను స్మరించడం ఒక ఆశీర్వాదం" అని అన్నారు.

ఈ శతజయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప సత్కారం, అదృష్టం, ఆధ్యాత్మిక అనుభూతి అని, "బాబా ఆశీస్సులు ఎప్పుడూ మనతో ఉన్నాయి... మమ్మల్ని నడిపిస్తున్నాయి" అని సచిన్ తెలిపారు.

# డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్ల దోపిడీకి వ్యతిరేకంగా మహా ధర్నా

**ఇది కద నిజం, హైదరాబాద్:**

తెలంగాణ ఫిలించాంబర్ ఆధ్వర్యంలో డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ క్యూబ్, యుఎఫ్ఓ, పీఎక్స్ డీ అధిక యూజర్ ఛార్జీలు, సినిమా థియేటర్స్ లో తినుబండారాల రేట్స్, సినిమా పైరసీకి వ్యతిరేకంగా తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయం దగ్గర మహాధర్నా నిర్వహించారు. టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ సారథ్యంలో జరిగిన ఈ మహాధర్నాలో నిర్మాతలు లయన్ సాయి వెంకట్, గురురాజ్, డీఎస్ రెడ్డి, రవి, నటుడు, హీరో సన్నీ, దర్శకుడు సిరాజ్ తో పాటు పలువురు దర్శక నిర్మాతలు, ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – తెలుగు సినిమా పరిశ్రమలోని ముగ్గురు ప్రొడ్యూసర్స్ తమ స్వార్థంతో చేస్తున్న నిర్వాకాల వల్ల చిన్న సినిమా మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. సినిమాను థియేటర్స్ లో ప్రదర్శించే డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ క్యూబ్, యూఎఫ్ వో, పీఎక్స్ డీ తెలుగు నిర్మాతల నుంచి వారానికి పది వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. దీంతో ఒక్కో సినిమా రిలీజ్ కు కనీసం పది లక్షల రూపాయలు నిర్మాతలు భారాన్ని మోయాల్సివస్తోంది. మల్టీప్లెక్స్ లో అయితే వారానికి 15 వేల రూపాయలు నిర్మాత చెల్లించాలి. ఇదే పక్క రాష్ట్రాల్లో 2500 నుంచి 3 వేల రూపాయల మాత్రమే ఛార్జీలు ఉన్నాయి. మన దగ్గర మాత్రం ఇంత అధిక ధరలు ఎందుకు చెల్లించాలి. ముగ్గురు



ప్రొడ్యూసర్స్ ఈ డిజిటల్ ప్రొవైడింగ్ కంపెనీల్లో పార్టనర్స్ గా ఉంటూ తెలుగు చిత్ర పరిశ్రమను లూటీ చేస్తున్నారు. థియేటర్స్ వాళ్ల కంట్రోల్ లోనే ఉన్నాయి. థియేటర్స్ లో వందల రూపాయలు తినుబండారాలకే ఖర్చువుతోంది. టికెట్ రేట్లు భారీగా ఉంటున్నాయి. దీంతో సామాన్య ప్రేక్షకుడు చిన్న సినిమాను థియేటర్స్ లో చూసేందుకు రావడం లేదు. ఏడాదిలో రిలీజయ్యే 250 చిత్రాల్లో 200 చిన్న చిత్రాలే ఉంటున్నాయి. అలాంటి చిన్న సినిమా ఈ రోజున బతికే పరిస్థితి లేదు. నేను నిర్మాతగా దాదాపు 50 సినిమాలు నిర్మించా. అప్పట్లో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. టీఎఫ్ సీసీ తరుపున మా పోరాటం కొనసాగిస్తాం. సదరు ముగ్గురు ప్రొడ్యూసర్స్ ఇంటి ముందు ధర్నాలు చేస్తాం. పైరసీ అరికట్టేందుకు తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు అభినందనీయం అన్నారు. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ – డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ మాఫియాలా తయారయ్యారు. ఇక్కడి ప్రొడ్యూసర్స్ కొందరు ఆ కంపెనీలతో కుమ్మక్కై చిన్న నిర్మాతలను దోపిడీ చేస్తున్నారు. నేను జయహో రామానుజా అనే సినిమాను నిర్మించి రిలీజ్ కోసం ప్రయత్నిస్తున్నాను. 400 థియేటర్స్ లో సినిమా రిలీజ్ చేయాలంటే 50 లక్షల రూపాయలు ఈ కంటెంట్ ప్రొవైడర్స్ కే పెట్టాల్సివస్తోంది. ఇక చిన్న నిర్మాత బతికే పరిస్థితి ఎక్కడుంది. సామాన్యుడు థియేటర్ కు వెళ్లాలంటే 2, 3 వేల రూపాయలు ఖర్చు పెట్టాలి. టికెట్ రేట్స్ పెంచారు. ఇవన్నీ చూసి చిన్న సినిమాకు రావాల్సిన ప్రేక్షకుడు కూడా రావడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. చిన్న సినిమాను బతికించాలని కోరుతున్నా అన్నారు. నిర్మాత డి ఎస్ రెడ్డి మాట్లాడుతూ చిన్న సినిమా బ్రతకాలంటే డిజిటల్ చార్జీలు, థియేటర్స్ లో తినుబండారాల రేట్లు, టికెట్ చార్జీలు తగ్గించాలి అన్నారు. నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ – నేను ముమైత్ ఖాత్ తో మంగతాయారు టిఫిన్ సెంటర్ అనే సినిమా చేస్తే డిస్ట్రిబ్యూటర్స్ అడ్వాన్స్ గా డబ్బులు ఇచ్చారు. అలాంటిది ఇటీవల నేను కోట్లాది రూపాయలతో కొన్ని సినిమాలు నిర్మిస్తే రూపాయి తిరిగి రాలేదు. అలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ఇప్పుడు చిత్ర పరిశ్రమలో చిన్న నిర్మాతలు ఉన్నారు. చిన్న నిర్మాతలు అనేక రకాల దోపిడీలకు గురవుతున్నారు. కంటెంట్ ప్రొవైడర్స్ రేట్స్, టికెట్ రేట్స్, తినుబండారాల రేట్స్ తగ్గించాలి. లేకుంటే ఇండస్ట్రీలో వేళ్ల మీద లెక్కపెట్టే ఆ కొద్ది మంది నిర్మాతలు మాత్రమే ఉంటారు. చిన్న నిర్మాతలెవరూ ఉండరు. ఏడాదిలో నెలకో సినిమా కూడా రిలీజ్ కాదు. థియేటర్స్ మూసుకునే పరిస్థితి వస్తుంది. ఈ సమస్యలపై పోరాడుతున్న నా తోటి టీఎఫ్ సీసీ నాయకులకు నా అభినందనలు అన్నారు. నటుడు, దర్శకుడు సిరాజ్ మాట్లాడుతూ – చిన్న సినిమాకు థియేటర్స్ దొరకడం లేదు. ఓటీటీ, శాటిలైట్ వాళ్లు తీసుకోవడం లేదు. డిస్ట్రిబ్యూటర్స్ ఇచ్చే ఊరి బయటి థియేటర్స్ కు ప్రేక్షకులు రావడానికి ఆసక్తి చూపరు. చిన్న సినిమా బతికితేనే ఇండస్ట్రీ బాగుంటుంది. డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ క్యూబ్, యూఎఫ్ వో తమ రేట్స్ ను తగ్గించాలి. లేకుంటే ఈ ధర్నాలు ఆగవు. కొనసాగిస్తూనే ఉంటాం అన్నారు.

# డైరెక్టర్ రాజమౌళి కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన బీజేపీ నేత చికోటీ ప్రవీణ్

మదం ఎక్కిన ఏనుగు మురికి కాల్వలో పడ్డట్టు రాజమౌళి తీరు ఉంది
ఎస్ ఎస్ రాజమౌళి వెంటనే హిందువులకు క్షమపన చెప్పాలి
లేదంటే హిందువు సమాజం నిన్ను క్షమించదు
దేవుడి పేరుతో సినిమా తీసి డబ్బులు సంపాదించే నీవు ఇలా మాట్లాడటం తగదు?
దేవుడిని నమ్మని నీవు సినిమా ప్రారంభానికి ముందు పూజ ఎందుకు చేస్తావు ?
నీవు అహంకారం తో ఇలాగే వెళ్తే నీ పతనం ఖాయం

# తెలంగాణ ఈశాన్య భారత సంస్కృతుల అనుసంధానానికి SATG-T&S మహోత్సవం

**ఇది కద నిజం, హైదరాబాద్:**



తెలంగాణ గవర్నర్ ఆధ్వర్యంలో జరుగుతున్న *SATG - T&S (Telangana Meets North East India)* కార్యక్రమం "సంస్కృతులను అనుసంధానించడం భవిష్యత్తులను సృష్టించడం" లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత బాక్సింగ్ రంగంలో ప్రముఖురాలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత సంధ్యా గురుంగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిక్కింలోని క్రీడలు మరియు యువజన వ్యవహారాల విభాగానికి ప్రధాన కోచ్‌గా పనిచేస్తున్న సంధ్యా గురుంగ్, ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లినా బోర్గోహైన్, జమునా బోరో, సిమ్రంజీత్ కౌర్ వంటి పలువురు ప్రముఖ బాక్సర్లకు శిక్షణ అందించారు. హైదరాబాద్‌కు చేరుకున్న ఆమెను శంషాబాద్ విమానాశ్రయంలో ప్రముఖ బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి ఘనంగా ఆహ్వానించారు.

# ప్రజలకు నాణ్యమైన వార్తలను అందించాలి: వనం శ్రీరామ్ రెడ్డి

**ఇది కద నిజం, అత్తాపూర్:**

ప్రజలకు నిజాయితీతో కూడిన నాణ్యమైన వార్తలను అందించడం ప్రతి మీడియా సంస్థ బాధ్యతగా భావించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వనం శ్రీరామ్ రెడ్డి అన్నారు. అత్తాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో "ఇది కద నిజం" దినపత్రిక నూతన లోగోను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి నిజమైన సమాచారం చేరేలా మీడియా కీలక పాత్ర పోషిస్తుందని శ్రీరామ్ రెడ్డి అన్నారు. నేటి కాలంలో సమాచార ప్రభావం అమితమైందని, ఒక వార్త ప్రజల ఆలోచనా ధోరణిని మార్చే శక్తి కలిగి ఉందని ఆయన చెప్పారు. మీడియా సంస్థలు ఆ శక్తిని సమాజ ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని వినియోగించాలని సూచించారు. మీడియా అభివృద్ధికి ఇది ఒక మంచి ప్రారంభమని, ఈ పత్రిక ప్రజలకు విశ్వసనీయమైన వేదికగా నిలవాలని ఆశాభావం వ్యక్తమైంది. సోషల్ మీడియాలో విస్తరిస్తున్న తప్పుడు వార్తలు ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతమైన జర్నలిజం మరింత అవసరం. 'ఇది కద నిజం' వంటి పత్రికలు ప్రజలకు స్పష్టమైన, పరిశుద్ధమైన సమాచారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం" అని శ్రీరామ్ రెడ్డి అభిప్రాయపడ్డారు లోగో ఆవిష్కరణ సందర్భంగా




వ్యవస్థాపకులు పత్రిక లక్ష్యాలు, ప్రజలకు చేరవేయబోయే అంశాలు, పారదర్శక వార్తల జాలిని రూపుదిద్దడంపై వివరించారు. పత్రిక పూర్తిగా ప్రజాకేంద్రంగా పనిచేసి, స్థానిక సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై నిష్పక్షపాత వార్తలు అందించనున్నట్టు తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్‌లో వాహనాలను తనిఖీ చేసిన అత్తాపూర్ పోలీసులు



**ఇది కద నిజం,**

అత్తాపూర్: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రాంతాల్లో పోలీసులు భారీ స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళల్లో కూడా కొనసాగిన ఈ డ్రైవ్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు తదితర వాహనాలను పోలీసులు ఆపి పత్రాలు, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలను పరీక్షించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు తరచుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నియమాలు పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని, హెల్మెట్ లేకుండా ప్రయాణం, మద్యం సేవించి డ్రైవింగ్, పక్కా పత్రాలు లేకుండా వాహనం నడపడం వంటి చర్యలకు కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# హైదరాబాదులో రెండవ రోజు కొనసాగిన ఐటీ సోదాలు




**ఇది కద నిజం, హైదరాబాద్:**

హైదరాబాద్ లో పలు చోట్ల సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు..పిస్తా హౌస్, మేహిఫిల్, షాగ్ హౌస్ హోటల్స్ లలో, యజమానుల ఇళ్లలో సోదాలు చేసిన ఐటీ అధికారులు.ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్న పిస్తా హౌస్, మేహిఫిల్, షాగ్ హౌస్ హోటల్స్. ఐటీ రిటర్న్ లలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన ఐటీ అధికారులు.నిన్న ఉదయం 6 గంటలకు ప్రధాన కార్యాలయాలు, హోటల్స్, రెస్టారెంట్స్ లలో ఐటీ తనిఖీలు. రాజేంద్రనగర్ లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ అబ్దుల్ మోషీ ఇళ్లల్లో కొనసాగుతున్న ఐటి అధికారుల సోదాలు ఇప్పటికే మహమ్మద్ మాజీద్ సంబంధించిన వర్కర్స్ ఇళ్లల్లో సోదాలు చేసిన ఐటీ అధికారులు. వర్కర్ల దగ్గర నుండీ కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్ లు స్వాధీనం చేసుకున్న ఐటీ. రికార్డుల్లో చూపిన ఆదాయంకు నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం గుర్తింపు. ట్యాక్స్ చెల్లింపులో తేడాలను గుర్తించిన ఐటీ అధికారులు. షాగోస్ హోటల్స్ లో ముగిసిన ఐటీ సోదాలు . నిన్న రాత్రి 10 గంటల వరకు షాగ్ హౌస్ లో కొనసాగిన ఐటీ సోదాలు

# సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**ఇది కద నిజం:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ 130 సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కోసం యంపి పండ్ నుండి 99 లక్షలు మంజూరు చేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. డివిజన్ లోని సీనియర్ నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగిడి మల్లేష్, భీమరాజు, పులి బలరాం, రాచకొండ రాజు, మంద మహేష్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ యండి అశోక్ రెడ్డికి, యంపి మంజూరు పత్రాన్ని వారి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ యండి పిఏకి ఇవ్వడం జరిగింది. వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది. పై సమస్య వల్ల కాలనీ ప్రజలు, స్కూల్ పిల్లలు, విధులకు వెళ్లే మహిళలు రోడ్డు పై పారే డ్రైనేజీ వాటర్ వల్ల ప్రతిరోజు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కావున దయచేసి వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది.

# యువతి, యువకుల కోసం నూతన సెట్విన్ కేంద్రం: పద్మారావు గౌడ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే



**ఇది కద నిజం:**

సీతాఫల్ మండీ లో నిర్మిస్తున్న సెట్విన్ నూతన భవన సముదాయ నిర్మాణ పనులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో నగరానికి చెందిన యువతీయువకులు ఉపాధి తప్పనిసరిగా పొందగల శిక్షణకు ఉపకరించేలా కొత్త సెట్విన్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. వారి అవసరాలకు అనుగుణంగా భవనాలను, సదుపాయాలను కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. రానున్న మూడు నెలల వ్యవధిలో నే కొత్త కేంద్రం కార్యకలాపాలు సిద్ధమవుతాయని అధికారులు తెలిపారు.

# కాల్చొద్దు.. కలియదున్నండి

వానాకాలం వరి కోతలు పూర్తయిన తరువాత రైతులు యాసంగి సాగుకు సన్నద్ధమవుతున్నారు. వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో సాగునీటి వనరులు కళకళలాడుతున్నాయి. భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో బోరు బావులు, కాలువలు, చెరువుల కింద యాసంగిలో మళ్లీ వరి సాగుకే అన్నదాతలు మొగ్గు చూపుతున్నారు. అయితే కోతలు పూర్తయిన చాలామంది వరి కొయ్యలు ఎండిన తర్వాత కాల్చివేస్తున్నారు. వాటిని అలాగే నేలలో కలియదున్నితే మేలని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

# 'కింగ్డమ్' మూవీ రివ్యూ




**నటీనటులు:** విజయ్ దేవరకొండ- భాగ్యశ్రీ బోర్సే- సత్యదేవ్- వెంకిటేష్- బాబు రాజ్- అయ్యప్ప పి.శర్మ- రోహిణి- రాజ్ కుమార్ శర్మ తదితరులు

**సంగీతం:** అనిరుధ్

**ఛాయాగ్రహణం:** జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్

**నిర్మాతలు:** నాగవంశీ సాయి సౌజన్య

**రచన దర్శకత్వం:** గౌతమ్ తిన్ననూరి

కెరీర్ ఆరంభంలో తక్కువ టైంలో పెద్ద పెద్ద హిట్లు కొట్టి.. ఆ తర్వాత గాడి తప్పిన హీరో విజయ్ దేవరకొండ. ఇప్పుడతను 'జెర్సీ'ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో చేసిన కింగ్డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమా అంచనాలను అందకుండా? విజయ్ సక్సెస్ అందుకున్నాడా? తెలుసుకుందాం పదండి.

## కథ:

1991 ప్రాంతంలో సూరి (విజయ్ దేవరకొండ) హైదరాబాద్ లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తుంటాడు. చిన్నతనంలోనే తండ్రిని చంపి పారిపోయిన తన అన్న శివ (సత్యదేవ్) కోసం అతను ఎదురు చూస్తుంటాడు. అలాంటి సమయంలో శివ శ్రీలంకలోని జాఫ్నాలో ఒక స్మగ్లింగ్ గ్యాంగ్ కి లీడర్ గా ఉన్నట్లు సూరికి తెలుస్తుంది. ఒక పోలీస్ అధికారి శివ గురించి ఈ విషయం చెప్పి అతడిని తిరిగి తీసుకురావడం కోసం జాఫ్నాకు సూరిని గూఢచారిగా పంపిస్తాడు. మరి జాఫ్నాకు వెళ్లిన సూరి.. శివను కనుక్కున్నాడా? తన అన్నను తిరిగి తెచ్చుకున్నాడా? అక్కడ అతడికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? వాటిని అతనెలా ఛేదించాడు? ఈ ప్రశ్నలన్నిటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

## కథనం- విశ్లేషణ:

విజయ్ దేవరకొండ చివరగా ఎప్పుడు నిఖార్సయిన హిట్టు కొట్టాడో తన అభిమానులు కూడా మరిచిపోయిన పరిస్థితి. అయినా తన కొత్త చిత్రం 'కింగ్డమ్'పై ప్రేక్షకుల్లో అమితాసక్తి కనిపించిందంటే అందుకు ప్రధాన కారణం.. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. మళ్ళీ రావా.. జెర్సీ చిత్రాలతో తన స్థాయి వేరని చాటుకున్న ఈ యువ దర్శకుడు 'కింగ్డమ్'ప్రోమోలతో ప్రేక్షకులను ఆశల పల్లకిలో ఊరేగించాడు. గౌతమ్ అంటే భిన్నంగా ఏదో చేస్తాడని.. కొత్త అనుభూతి పంచుతాడనే భరోసాతో 'కింగ్డమ్'థియేటర్లలో అడుగు పెట్టారు. కానీ వారిని ఊరించి ఊరించి ఒకింత నిరాశకే గురి చేస్తాడు గౌతమ్. ఓవైపు తన వ జా ర ం క

చ రా వి న న్నా నే.. ఇంకోవైపు పాపులర్ 'ట్రెండు'ప్రభావంలో పడిపోయాడా అనిపిస్తుంది 'కింగ్డమ్'చూస్తున్నంతసేపు. ఈ ఊగిసలాటలో ఈ చిత్రం ప్రేక్షకులకు మిశ్రమానుభూతినే మిగులుస్తుంది. ఏదో గొప్పగా చూడబోతున్నామనే ఆశలు రేకెత్తించి.. చివరికి ఇంతేనా అనుకునేలా ఒకింత నిరాశకు గురి చేస్తోంది. 'కింగ్డమ్'బాలేదని అనలేం.. అదే సమయంలో బాగుందని ధీమాగానూ చెప్పలేని పరిస్థితి.నాగరిక సమాజానికి దూరంగా ఓ ప్రపంచం.. అందులో బానిస బతుకులు బతికే జనం.. దినదిన గండంగా గడుపుతున్న తమను కాపాడ్డానికి ఒకడొస్తాడని ఆ జనం ఎంతో కాలంగా ఎదురు చూస్తుంటే.. అక్కడికి అనామకుడిలా వచ్చి వారి రక్షకుడిగా మారే కథానాయకుడు.. ఇది ఎన్నో ఏళ్ల నుంచి నడుస్తున్న మాస్ హీరో కథల ఫార్ములా. నేపథ్యం విషయంలో బాగానే కసరత్తు చేసినప్పటికీ.. టేకింగ్ పరంగా తన ముద్రను చూపించినప్పటికీ.. కథను నడిపించడంలో గౌతమ్ తిన్ననూరి సైతం చివరికి ఈ సగటు ఫార్ములాలోనే పడిపోయాడు. 'యుగానికి ఒక్కడు'.. 'ఛత్రపతి'.. 'కేజీఎఫ్'లాంటి సినిమాలను మిక్సీలో కలిపి కొట్టినట్లుగా అనిపిస్తుంది ఈ సినిమా చూస్తుంటే. ఐతే ఈ కథలను ఎన్నిసార్లు తీసినా జనం చూస్తారు.. ఈలలు వేస్తారు.. ఉద్వేగంతో ఊగిపోతారు.. అది ఎప్పుడంటే బలమైన ఎమోషన్ కుదిరినపుడు. గౌతమ్ ఇలా ప్రేక్షకులను ఊపేయడానికి అన్నదమ్ముల ఎమోషన్ ను మార్గంగా ఎంచుకున్నాడు. ప్రాణంగా ప్రేమించే అన్న అనుకోకుండా తనను వదిలి వెళ్లిపోతే.. తన కోసం ఎన్నో ఏళ్ల తర్వాత వెతుక్కుంటూ వెళ్లే తమ్ముడి ఎమోషన్ మీద ఒక దశ వరకు దర్శకుడు ఆసక్తికరంగానే కథను నడిపించాడు.ఐతే ఈ అన్నదమ్ములిద్దరూ తిరిగి కలిసే వరకు బలంగా అనిపించే ఎమోషన్.. ఆ తర్వాత మాత్రం పలుచబడిపోయింది. అక్కడ్నుంచి సినిమాను ముందుకు నడిపించడానికి ఈ ఎమోషన్ పెద్దగా ఉపయోగపడలేదు. హీరోను యోధుడిని చేయడానికి బలవంతంగా చేసిన ప్రయత్నం కృత్రిమంగా అనిపించడం వల్ల.. పతాక ఘట్టాలను ఎంత భారీగా.. అదిరిపోయే ఎలివేషన్ తో తీసినప్పటికీ రావాల్సిన హై రాలేదు. ఐతే ఓవరాల్ గా అసంతృప్తిని మిగిల్చినా.. 'కింగ్డమ్'ఎక్కడా బోరింగ్ గా మాత్రం అనిపించదు. సినిమాలో హైలైట్ అని చెప్పుకోదగ్గ ఎపిసోడ్లు ఉన్నాయి. ముఖ్యంగా ప్రథమార్ధం సినిమాకు పెద్ద ప్లస్. ఈ కథను.. హీరో పాత్రను మొదలుపెట్టిన తీరు ఎంతో ఆసక్తి రేకెత్తిస్తుంది. కనిపించకుండా పోయిన తన అన్న కోసం హీరో స్పైగా మారే వైనం.. శ్రీలంకకు వెళ్లి తన అన్నను కలవడానికి చేసే ప్రయత్నం.. ఈ ఎపిసోడ్లన్నీ పకడ్బందీగా తెరకెక్కించాడు దర్శకుడు గౌతమ్. జాఫ్నాలో స్మగ్లింగ్ గ్యాంగ్స్.. అక్కడుండే తెలుగు తెగ.. ఆర్మీకి వీరికి మధ్య ఘర్షణ.. ఈ సెటప్ అంతా భారీగా.. క్యూరియాసిటీ పెంచేలా ఉంటుంది. హీరో అక్కడికి వెళ్లి తన అన్నతో కలిసి తన గ్యాంగులో ఒకడిగా మారడం.. తర్వాత నాయకుడిగా ఎదగడం.. ఈ క్రమంలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్లు ఇవన్నీ మంచి టెంపోతో సాగుతాయి. విరామ సమయానికి 'కింగ్డమ్'మంచి హై ఇస్తుంది.కానీ ద్వితీయార్ధం గురించి ఎంతో ఊహించుకుంటే.. అది మాత్రం నిరాశకు గురి చేస్తుంది. హీరో ఒక లక్ష్యంతో ఒక చోటికి వెళ్లినపుడు ఆ లక్ష్యమైనా నెరవేరాలి. లేదా అంతకుమించిన ఒక పెద్ద ప్రయోజనమైనా చేకూరాలి. ఐతే 'కింగ్డమ్'లో ఈ రెండూ జరక్కపోవడమే విడ్డూరంగా అనిపిస్తుంది. హీరో శ్రీలంకకు వెళ్లిన పని పూర్తి కాదు. పోనీ అంతకుమించిన పెద్ద కార్యం ఏదైనా పూర్తి చేస్తాడా అంటే అదీ లేదు. అక్కడి పరిస్థితులను ఇంకా కాంప్లికేట్ చేస్తాడు. జరగాల్సిన నష్టమంతా జరిగిపోయాక తమ కోసం ఒక రక్షకుడు వచ్చాడంటూ అతణ్ని అక్కడి జనం అతణ్ని కీర్తిస్తారు. దీంతో హీరో ఏ పర్పస్ తో అక్కడికి వెళ్లాడు.. ఏం సాధించాడు అని చూస్తే చివరికి పెద్దగా ఏమీ కనిపించదు. ప్రిక్లైమాక్సులో ఊచకోత ఎపిసోడ్లో మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. తమ వ్యాపారానికి మూలమైన వాళ్లనే విలన్ నామరూపాల్లేకుండా చేయాలనుకోవడంలో లాజిక్ ఏంటో అర్థం కాదు. క్లైమాక్సులో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ బాగున్నా.. అది అనేక ప్రశ్నలను రేకెత్తిస్తుంది. ఈ ప్రశ్నలకు సమాధానం సెకండ్ పార్టులో చూసుకోమన్నట్లుగా లీడ్ ఇచ్చి సినిమాను ఒక అసంతృప్తితోనే ముగించారు. ఓవరాల్ గా చెప్పాలంటే 'కింగ్డమ్'లో గొప్పగా ఏదో చేయడానికి ఒక ప్రయత్నం జరిగినా.. అది సంతృప్తికరంగా మాత్రం ముగియలేదు. ఒకసారి చూడ్డానికి ఢోకా లేని ఈ సినిమాపై ఎక్కువ అంచనాలను పెట్టుకోకపోవడం మంచిది.




## నటీనటులు:

పెర్ఫామెన్స్ పరంగా విజయ్ దేవరకొండకు 'కింగ్డమ్'కెరీర్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఒకటవుతుంది. సూరి పాత్ర కోసం అతను ప్రాణం పెట్టేశాడు. ఆరంభం నుంచి చివరి వరకు ఒక ఇంటెన్సిటీతో సాగే పాత్రలో విజయ్ ఎంతో చక్కగా ఒదిగిపోయాడు. లుక్ పరంగానే కాక బాడీ లాంగ్వేజ్ లోనూ విజయ్ వైవిధ్యం చూపించాడు. అన్న కోసం తపించే తమ్ముడి పాత్రలో అతను భావోద్వేగాలను చక్కగా పలికించాడు. విజయ్ అన్నగా సత్యదేవ్ కూడా చాలా బాగా నటించాడు. అతనెంత మంచి పెర్ఫామర్ అన్నది మరోసారి ఈ సినిమాలో రుజువైంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పాత్ర పరిధి మరీ తగ్గించేశారు. తన మీద సన్నివేశాలను, పాటను ఎడిటింగ్ లో తీసేసినట్లున్నారు. అందుకే ఆ క్యారెక్టర్ ఇంపాక్ట్ పెద్దగా కనిపించదు. కనిపించిన తక్కువ సన్నివేశాల్లో భాగ్యశ్రీ బాగానే అనిపించినా.. తనకి ఈ కథలో పెద్దగా ప్రాధాన్యం కనిపించదు. విలన్ పాత్రలో వెంకిటేష్ ఆకట్టుకున్నాడు. కేవలం కళ్లతో విలనీని పండించాడు. కానీ తన పాత్ర నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తాం. మరో మలయాళ నటుడు బాబు రాజ్.. అయ్యప్ప పి.శర్మ.. రాజ్ కుమార్ కసిరెడ్డి.. వీళ్లంతా సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. హీరోని స్పైగా మార్చే పాత్రలో చేసిన బాలీవుడ్ నటుడు కూడా ఓకే.

## సాంకేతిక వర్గం:

'కింగ్డమ్'కు సాంకేతికంగా అతి పెద్ద ఆకర్షణ అనిరుధే. తన నేపథ్య సంగీతం సినిమాను డ్రైవ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. ప్రతి సన్నివేశాన్నీ దాని స్థాయికి మించి పైకి లేపడానికి అనిరుధ్ ప్రయత్నించాడు. తన పాటలు కూడా సినిమాలో బాగానే కుదిరాయి. కానీ 'కింగ్డమ్'లో చార్ట్ బస్టర్ అనిపించే సాంగ్ అయితే ఏదీ లేకపోవడం మైనస్సే. జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్ కలిసి అందించిన ఛాయాగ్రహణం సినిమాలో మరో ఆకర్షణ. విజువల్స్ టాప్ నాచ్ అనిపిస్తాయి. ప్రతి సన్నివేశాన్నీ అందంగా తీర్చిదిద్దారు. సినిమాను చాలా రిచ్ గా తీశారు. పెద్ద హీరోల సినిమాల స్థాయిలో సితార సంస్థ ఖర్చు పెట్టింది. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ప్రయత్నాన్ని తక్కువ చేయలేం కానీ.. తన మీద పెట్టుకున్న అంచనాలను మాత్రం అందుకోలేకపోయాడు. కథ విషయంలో ఆతను చేసిన కసరత్తు తెరపై కనిపిస్తుంది. టేకింగ్ పరంగా అతను తన ముద్రను చూపించాడు. ఒక దశ వరకు కథాకథనాలను బాగానే నడిపించాడు. కానీ తర్వాత మాత్రం 'కేజీఎఫ్'తరహా సినిమాల ప్రభావానికి లోనై గాడి తప్పాడనిపిస్తుంది. డ్రామాను అనుకున్నంతగా రక్తికట్టించలేకపోయాడు.

**చివరగా: కింగ్డమ్.. ఓ మోస్తరు కిక్కు**

**రేటింగ్: 2.5/5**

## రిషభ్ శెట్టి.. కన్నడ కంటే తెలుగులోనే ఎక్కువ!



కాంతారా సినిమాతో కన్నడ హీరో రిషభ్ శెట్టి భారీ విజయం అందుకున్నాడు. ఈ సినిమాతో పాన్ఇండియా స్టార్ గా మారడమే కాకుండా, నేషనల్ అవార్డ్ కూడా సాధించాడు. ప్రస్తుతం కాంతారకు ముందు కథ ప్రీక్వెల్ తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా అక్టోబర్ లో థియేటర్లలోకి రానుంది. కాంతారాతో పాన్ఇండియా స్టార్ గా మారిన రిషభ్ ఇప్పుడు తెలుగు, హిందీ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టాడు. ఈ రెండు ఇండస్ట్రీల్లో నేరుగా ఒరిజినల్ లాంగ్వేజెస్ సినిమాలతో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. తెలుగులో డైరెక్ట్ గా జై హనుమాన్ చేస్తున్నాడు. యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇక హిందీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి దేశభక్తి, భక్తి ఇతివృత్తాల నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాల్లో నటిస్తున్నాడు.అయితే కాంతారా ప్రీక్వెల్ తర్వాత ప్రస్తుతం రిషబ్ చేతిలో కన్నడ ప్రాజెక్ట్ లు ఏమీ లేవు. కొత్తగా ఏ కన్నడ సినిమాకు సంతకం చేయలేదు. కానీ ఇదే సమయంలో బాలీవుడ్, టాలీవుడ్ లో చిత్రాలకు పచ్చజెండా ఊపుతున్నాడు. దీన్ని బట్టి చూస్తే, రిషభ్ కన్నడ కంటే ఎక్కువగా తెలుగు, బాలీవుడ్ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఇక క్రేజ్ పెరిగితే, రెమ్యూనరేషనూ పెరుగుతుంది కదా! దీనికి రిషభ్ ఏమాత్రం మినహాయింపు కాదు. అతను కూడా పారితోషికం భారీగా పెంచాడట. ఎంత భారీగా అంటే.. అతను కన్నడ సినిమాల కంటే తెలుగు సినిమాలకే అత్యధికంగా తీసుకునే అంత అన్నమాట. అయితే తెలుగులోనూ ఆతడిని డీసెంట్ మార్కెట్, ప్రేక్షకుల ఆదరణ ఉందని నమ్ముతున్న మేకర్స్ కూడా భారీగా ఇచ్చేందుకు వెనకాడడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.మరోవైపు, తెలుగు నిర్మాతలు కూడా పాన్ఇండియా రేంజ్ లో సినిమాలు నిర్మించేందుకే మొగ్గు చూపుతున్నారు. ఈ లెక్కన రిషభ్ కు కాంతారాతో దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ వచ్చింది. దీంతో వారు అతన్ని ప్రాజెక్ట్ కు ఒప్పించడానికి అత్యధిక పారితోషికం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని పరిశ్రమలో వినిపిస్తున్న మాట.కాగా, కాంతారా ప్రీక్వెల్ సినిమా అక్టోబర్ 2 వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సినిమాకు రిషభ్ స్వయంగా దర్శకత్వం వహించాడు. ఇప్పటికే తొలి పార్ట్ హిట్ కావడంతో ఈ ప్రీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి.

## కియరా బికినీ సోయగాలు మైండ్ బ్లాక్



అందాల ఆరబోతలో నేటితరం కథానాయికలు కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. బాలీవుడ్‌లో చాలామంది యువకథానాయికలు బికినీ షోలతో దుమ్ము రేపుతున్నారు. నటవారసురాళ్లుగా బరిలోకి దిగిన భామలు బికినీ బీచ్ సెలబ్రేషన్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే ఈతరంలో ఎవరికీ తీసిపోని అందం కియరా అద్వాణీ సొంతం. సాంప్రదాయ చీరకట్టు అయినా, డిజైనర్ లెహంగాల్లో అయినా, లేదా బికినీలు మోనోకినిల్లో అయినా కియరా దివ్యమైన రూపం కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది.బాలీవుడ్‌లో ప్రముఖ నటగురువు వద్ద శిక్షణ తీసుకుని మరీ బరిలోకి దిగిన కియరా తొలిగా టాలీవుడ్ లో కథానాయికగా నిరూపించుకుని, అటుపై బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఇరు పరిశ్రమల్లోను కియరా క్రేజ్ ఉన్న కథానాయికగా ఎదిగింది. ఇంతలోనే స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లాడి ఫ్యామిలీ లైఫ్ ని కూడా బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవలే కియరా ఒక బిడ్డకు జన్మనిచ్చి మామ్ అయిన సంగతి తెలిసిందే.ఇదే సమయంలో కియరా నటించిన క్రేజీ చిత్రం వార్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో హృతిక్ సరసన కియరా నటించింది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. శంకర్ - చరణ్ కాంబినేషన్ లో వచ్చిన 'గేమ్ ఛేంజర్' తర్వాత కియరాకు ఇది మరో భారీ పాన్ ఇండియన్ చిత్రం. ఇందులో ఈ బ్యూటీ గ్లామరస్ రోల్ లో మెరుపులు మెరిపించనుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆవన్ జావన్.. అంటూ సాగే పాటలో కియరా బికినీ సోయగాలు మతులు చెడగొట్టడం ఖాయమని గుసగుస వినిపిస్తోంది. ట్రైలర్ గ్లింప్స్ లో కియరా నియాన్ గ్రీన్ బికినీలో కొన్ని సెకన్ల పాటు గడగడ లాడించింది. తాజాగా ఈ పాట టీజర్ విడుదలైంది.'వార్ 2' మొదటి సింగిల్ త్వరలో విడుదల కానుంది. తాజాగా రిలీజైన టీజర్‌లో హృతిక్ రోషన్ కియారా అద్వానీల నడుమ రొమాన్స్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆవన్ జావన్ పాటను అర్జిత్ సింగ్ -నిఖితా గాంధీ పాడారు. ప్రీతమ్ సంగీతం అందించగా, అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించారు. కొద్దిరోజుల క్రితం విడుదలైన ట్రైలర్‌లో హృతిక్, ఎన్టీఆర్ మధ్య భీకరమైన వార్ ని చూపిస్తూనే, ఒక ఛమక్కులాంటి యాక్షన్ సీక్వెన్స్ లో కియరా స్టంట్స్ ని కూడా చూపించారు. అందుకు విరుద్ధంగా ట్రైలర్ లోని ఒక సాంగ్ బిట్‌లో బికినీలో ఛమక్కున మెరిపించింది ఈ బ్యూటీ. వార్ 2 ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది. హృతిక్ వర్సెస్ తారక్ వార్ ఎలా ఉండబోతోందో వీక్షించేందుకు ఫ్యాన్స్ ఎగ్జయిటింగ్‌గా వేచి చూస్తున్నారు.

## సూర్యకి సూపర్ స్టార్ ఫ్యాన్స్ రిక్వెస్ట్, వార్నింగ్..!



కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లో అడుగు పెట్టారు. ఇప్పటికే ఆయన రాజకీయ నాయకుడిగా మారి పోయాడు. సమయం ఉన్నప్పుడు 'జన నాయగన్' సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ ఏడాదిలోనే విడుదల చేయాలని భావించినప్పటికీ వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కనుక ఎన్నికల్లో మైలేజ్ కోసం విజయ్ నటిస్తున్న ఈ చివరి సినిమాను వచ్చే ఏడాది పొంగల్ రేసులో దించడం జరిగింది. జన నాయగన్ సినిమాను వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేస్తామని ప్రకటించి చాలా నెలలు అవుతుంది. కనుక పెద్ద హీరోల సినిమాలు పొంగల్ రేసులో ఉండే అవకాశం లేదని చాలా మంది భావించారు. కానీ అనూహ్యంగా రెండు సినిమాలు పొంగల్ రేసులోకి విజయ్‌తో ఢీ కొట్టేందుకు దూక బోతున్నాయి.శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న 'పరాశక్తి' సినిమాను 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. శివ కార్తికేయన్ ఒక మోస్తరు హీరో కనుక పెద్దగా ఇబ్బంది ఏం ఉండదు అనుకున్నారు. కానీ ఇప్పుడు తమిళ స్టార్ హీరో సూర్య నటించిన 'కరుప్పు' సినిమాను సైతం 2026 సంక్రాంతి రేసులో విడుదల చేయాలని నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందట కరుప్పు సినిమాను ఈ ఏడాది చివర్లో విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. అంతే కాకుండా సినిమాను పొంగల్ కి విడుదల చేయాలని కూడా భావిస్తున్నారు.విజయ్ సినిమా జన నాయగన్ పొంగల్ రేసులో ఒంటరిగా ఉంటే ఖచ్చితంగా రికార్డ్ స్థాయి ఓపెనింగ్స్ ఉంటాయి. కానీ సినిమాకు పోటీ ఉంటే ఖచ్చితంగా థియేటర్ల సంఖ్య తగ్గుతుంది, పోటీ ఉంటే ఓపెనింగ్ కూడా తగ్గుతాయి. విజయ్ చివరి సినిమా కనుక సోలో రిలీజ్‌కి అంతా సహకరించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. జన నాయగన్ సినిమాకు పోటీగా కరుప్పు సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో సూపర్ స్టార్ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరాశక్తి కారణంగానే విజయ్ సినిమాకు నష్టం ఉంటుంది అనుకుంటూ ఉంటే ఇప్పుడు కరుప్పు సినిమాతో సూర్య మరింత డ్యామేజ్ చేయబోతున్నాడు అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతోంది.